## ప్రజా పోరాటాలకు సిపిఎం సిద్ధమవుతోంది...

3

- సిపిఎం రాష్ట్ర నేత పోతినేని సుదర్శన్




# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

శుక్రవారం 15 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# గ్రూపు 3 పరీక్షకు సర్వం సిద్ధం...



### 87 పరీక్షా కేంద్రాలలో 27 వేల 984 మంది అభ్యర్థులు..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ అభ్యర్థులు ప్రశాంతంగా గ్రూప్–3 పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 17 ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు గ్రూప్–3 పరీక్షలు జరుగుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నారని, వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు మిగతా 2లో..

## పోలీసులకు పట్టుబడిన మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యురాలు ఓయం నందే



5

## నేడు మాలల ఆత్మీయ సమ్మేళనం...

- హాజరు కానున్న మాల ఎమ్మెల్యేలు..

2



## గొప్ప స్వాతంత్ర్య పోరాట యోధుడు నెహ్రూ

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్

4

# కలెక్టర్ పై దాడి హేయమైన చర్య

- ఖమ్మం జిల్లా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

4



# గ్రూప్ 3 పరీక్షకు సర్వం సిద్ధం...

(మొదటిపేజీ తరువాయి..)

అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9-30 గంటలకు, మధ్యాహ్నం 2-30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ను లు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు. హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందుగా వెళ్లి చూసుకోవాల ని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థు లు క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మాథమేటికల్ టేబుల్, లాగ్ టేబుల్, హ్యాండ్ బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్ షీట్స్, జువెలరీ (మంగళ సూత్రం, గాజులు సంబంధ ఐటెంలు మినహాయించి), ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని , చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని షూస్ వేసుకోవద్దని అన్నారు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. మోడల్ ఓఎంఆర్ షీట్లను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలని, ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళుటకు వీలులేదని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# నేడు మాలల ఆత్మీయ సమ్మేళనం...

- హాజరు కానున్న మాల ఎమ్మెల్యేలు..







**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

నేడు ఖమ్మం జిల్లా కేంద్రంలో ఒయాసిస్ ఏసీ ఫంక్షన్ హాల్లో జరగనున్న మాల, మాల ఉప కులాల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు తొలుత సమావే శానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ ఖమ్మం మాల లాయర్ల అసోసియేషన్ బాధ్యతలు ప్రముఖ హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్ ఆధ్వర్యంలో ఖమ్మం ఏసీపీని కలిసి వినతిపత్రం సమర్పించారు. నేడు జరిగే సమావేశానికి అడ్డంకులు లేకుండా సహకరించాలని ఈ సందర్భంగా పల్లా రాజశేఖర్ పోలీసు అధికారులను కోరారు. అనంతరం ఖమ్మం అంబేద్కర్ భవనంలో జరిగిన ప్రెస్ మీట్లో మాల మహానాడు నాయకులు గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ...ఖమ్మం నగరంలో ఒయాసిస్ రిసార్ట్ ఏసీ ఫంక్షన్ హాల్ లో జరుగు మాల మాల ఉపకులాలఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి వర్ధన్న పేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ జి చెన్నయ్య, రాష్ట్ర కన్వీనర్స్ దామాల సర్వయ్య, లతోపాటు రాష్ట్ర నాయకులు అందరూ పాల్గొంటారు.కావున ఈ ఆత్మీయ సమ్మేళ నానికి మాల కుల బంధువులందరూ సకాలంలో 10 గంటలకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఖమ్మం జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతటి వీరభద్రం విజ్ఞప్తి చేశారు. ఈ ప్రెస్ మీట్ లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్స్ పాల్గొన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం నగరంలోని బైక్ ర్యాలీ ఉంటుంది కావున కన్వీనర్స్ ముఖ్యు నాయకులు అందరూ పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## బండి రత్నాకర్‌కు ఘన నివాళులు



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

చింతకాని గ్రామం మాజీ సర్పంచ్ బండి రత్నాకర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నన్నకగోపాల్ రావు గారు బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు మంకెన రమేష్, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు పొనుగోటి రత్నాకర్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గురజాల హనుమంతరావు, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎస్ కే జానీ మియా, స్వర్ణ నాగేశ్వరరావు, నన్నక నరసింహారావు మరియు కూచిపూడి సతీష్ తదితరులు పాల్గొని బండి రత్నాకర్‌కి నివాళులు అర్పించడం జరిగింది.

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా పోట్లపల్లి...

- అభినందనలు తెలిపిన సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులు





**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ చేతుల మీదుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా పోట్లపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నా నియామ కానికి సహకరించిన సత్తుపల్లి సభ్యులు మట్టా రగమయికి మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దాయనంద్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి నావంతు కృషి చేస్తానని అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేవిధంగా విస్తృత ప్రచారం చేస్తానని సత్తుపల్లి ఎమ్మెల్యే రామగాయి, రాష్ట్ర నాయకులు దాయనంద్ గారు తన పైన ఉంచిన నమ్మకాన్ని కష్టపడి పనిచేసి నిలబెట్టుకుంటాను అని తెలియజేసారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా బాలల దినోత్సవం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ స్కూల్ ఖమ్మం సీబీఎస్ ఈ బ్రాంచ్‌లో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ శ్రీధర్ శ్రీవిద్య ఏజీఎం చేతన్ మధు ప్రిన్సిపాల్ నాగ ప్రవీణ వైస్ ప్రిన్సిపల్ సురేష్ ఇన్ చార్జెస్ పాల్గొన్నారు.

## నేలకొండపల్లి, ఖమ్మంలో దయాకర్ రెడ్డి పర్యటన






**నేలకొండపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి నేలకొండపల్లి మండలం, ఖమ్మం నగరంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మగడ్డ నగేష్ ప్రథమ వర్ధంతి వేడుకలో పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర లేడీ ఎంపోరియంను ప్రారంభించారు. చెరువుమాదారంలో జరిగిన నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరేపల్లి రవి కుమార్తె, కుమారుని ఓణీల అలంకరణ, పంచెకట్టు వేడుకలో పాల్గొన్నారు. చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం ఖమ్మం నగరంలోని వై ఎస్ ఆర్ కాలనీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చింతల సుజాత దశదిన కర్మలో పాల్గొన్నారు. చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

## నిరాడంబరంగా తుమ్మల జన్మదిన వేడుకలు నిర్వహించాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**




ఖమ్మంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు జన్మ దిన వేడుకలు నిరాడంబరంగా, సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, కమర్తపు మురళీ మాట్లాడారు. మంత్రి అభీష్టం మేరకు నాయకులు, కార్యకర్తలు నడుచుకోవాలని కోరారు. ఫ్లెక్సీ లు, కేకుల కటింగుల తో కాకుండా పేద విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. సమావేశం లో నాయకులు నీరజ, మనోహర్, సైదులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలకు సిపిఎం సిద్ధమవుతోంది...

- సిపిఎం రాష్ట్ర నేత పోతినేని సుదర్శన్

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

ప్రజా పోరాటాలకు సిపిఎం సిద్ధం అవుతుంది అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. గురువారం సిపిఎం ఖమ్మం 3 టౌన్ ఎనిమిదవ మహాసభ స్థానిక వర్తక సంఘం భవనంలో జరిగింది. మహాసభ కంటే ముందు మిర్చి మార్కెట్ నుండి బోస్ సెంటర్ మీదుగా వర్తకసంఘం భవనం వరకు ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి భారీ ప్రదర్శన జరిగింది. ప్రదర్శన అనంతరం వర్తన సంఘం భవనం ఎదురుగా పార్టీ జెండాను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ఆవిష్కరించారు. మహాసభకు అధ్యక్ష వర్గంగా వజేనేపల్లి శ్రీనివాసరావు, ఎర్ర గోపి, పత్తిపాక నాగ సులోచన, ఎల్లంపల్లి వెంకట్రావు వ్యవహరించారు. అనంతరం జరిగిన మహాసభలో ప్రారంభ



ఉపన్యాసం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అంత ముందు ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకి సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. మహాసభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సిపిఎం రాష్ట్ర నాయకులు ఏం సుబ్బారావు, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై విక్రమ్, బండి రమేష్, సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి



భూక్య శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, తుమ్మ విష్ణు,బండారు రమేష్, ఎంఏ జబ్బర్, దొంగల తిరుపతిరావు, ఎస్ నవీన్ రెడ్డి, పిన్నింటి రమ్య, మెరుగు రమణ, ఎస్.కె వి ఏ మీరా,కొమ్ము శ్రీను, ఉరి డి సుదర్శన్ రెడ్డి, ఖమ్మం వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శిలు ఎస్కె నాగులమీర ,బోడపాట్ల సుదర్శన్, అర్బన్ కార్యదర్శి ఉపేందర్, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు, ఎస్కె బషీర్, ప్రవీణ్, చింతల రమేష్, ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమాం, శీలం వీరబాబు, బండారు వీరబాబు, తుషాకుల లింగయ్య, షేక్ సైదులు, బండారు యాకయ్య, ముదాం శ్రీనివాసరావు, జిల్లా ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి బాలోత్సవం



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో నిర్వహించిన వేడుకలు బాలల హర్షాతిరేకలతో అంబరాన్ని అంటాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సెల్ఫ్ గవర్నమెంట్ మరియు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు అనంతరం జరిగిన కార్యక్రమంలో బాలల ఫ్యాన్సీ డ్రెస్సు అలాగే నృత్య ప్రదర్శనలు ఆద్యంతం రమణీయంగా సాగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ నేటి బాలలే భవిష్యత్తు భారత నిర్మాతలని వారి సర్వతో ముఖాభి



వృద్ధి జాతి అభివృద్ధిని అందుకు త్రివేణి పాఠశాల ఎల్లప్పుడూ తన వంతుగా కృషి చేస్తుందని అన్నారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బాలల ఔన్నత్యం కోసం అహరహము శ్రమించడానికి త్రివేణి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఆ మార్గంలోనే విద్య ప్రణాళిక రచించబడిందని అందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇన్చార్జి సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వికారాబాద్ కలెక్టర్‌పై దాడి హేయమైన చర్య...

- గరికె ఉపేంద్రరావు

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్, అధికారులపై జరిగిన దాడిని ఉద్యోగులే కాకుండా రాజకీయాలకు అతీతంగా అందరూ ఖండించాలని వీఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు కోరారు. కలెక్టర్ పై జరిగిన దాడిని నిర సిస్తూ గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ముందు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీ లు ధరించి నిరసనలు, ధర్నాలు చేపట్టాలని ఉద్యోగులకు జేఏసీ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఖమ్మం కలెక్టరేట్ వద్ద మధ్యాహ్నం 12 గంటలకు ధర్నా నిర్వహించినట్టు గరికె ఉపేంద్ర రావు తెలిపారు. ఈ ధర్నాలు పూర్వ విఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్ర రావు మాట్లాడుతూ. అధికారం లేదనో, అధికారం కోసమో ఉద్యోగులపై దాడికి ప్రేరేపించడం సరైన చర్య కాదన్నారు. హైదరాబాద్లో జరిగిన జేఏసీ అత్యవసర సమావే శంలో తీసుకున్నపలు నిర్ణయాల ప్రకారం ప్రకారం గురువారం. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ధర్నాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, జేఏసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సక్సెస్



చేసిన ప్రతీ ఒక్కరికీ గరికె ఉపేంద్ర రావు కృతజ్ఞతలు తెలిపారు.. "ప్రజలకు, అన్నిపా ర్టీలకు ఉద్యోగులందరూ సమానమే. కానీ అధికారులపై జరిగిన దాడిని ఖండించకపోగా, దాడికి పాల్పడిన వారిని పరామర్శించడం ప్రజాస్వామ్యానికే అవమానకరంగా మారే ప్రమాదం ఉందనీ. ఈ దాడి ఒకరిద్దరు అధికారులపై లేదా రెవెన్యూ శాఖాధికారులపై జరిగిన దాడిగా చూడవద్దనీ, తెలంగాణలో ని యావత్ఉద్యోగ లోకంపై జరిగిన దాడిగా భావిస్తున్నాం" అని గరికె ఉపేంద్ర రావు చెప్పారు.

**వీఆర్వోల వ్యవస్థ విధ్వంసంతోనే గ్రామాల్లో తప్పులు తడకలుగా రికార్డులు...గరికె ఉపేంద్ర రావు**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఆర్ఓలను దొంగలుగా.. దోపిడీదారులుగా చిత్రీకరించి ఏకపక్ష నిర్ణయాలతో ఐదువేల పైచిలుకు ఉన్న విఆర్ఓ ల వ్యవస్థను నిర్దాక్షిణ్యంగా... నిర్దయగా వీఆర్వోల వ్యవస్థను రద్దు చేయడం వల్ల వాటి దుష్ఫలితాలు ఇప్పుడిప్పుడే పల్లెల్లో దర్శనమిస్తున్నాయని విఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లాలో జిల్లా పరిపాలన అధికారి కలెక్టర్ పైనే దాడి చేసేందుకు చేసిన ప్రయత్నాలు క్షమించరానివని దాని వెనుక ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదని గరికె ఉపేంద్ర రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న ఉద్యోగులపై దాడి చేయడం అంటే పరోక్షంగా ప్రభుత్వంపై దాడి చేయడమేనని ఆయన అన్నారు. వీఆర్వో వ్యవస్థ మళ్లీ గ్రామాల్లో ఏర్పడేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను వీఆర్వోల సంక్షేమ సంఘం స్వాగతిస్తుందని ఆయన అన్నారు. అతి త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రైతులకు అన్ని వర్గాల వారికి అందుబాటులోకి రానున్న భూమాత కొత్త ఆర్వో ఆర్ చట్టం ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని గరికు ఉపేంద్ర రావు ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు కు పునాది

- ఖమ్మం మేయర్ నీరజ, ప్రముఖ వైద్యులు డా. మేదరమెట్ల అనిల్...
- ఖమ్మం షైన్ ఇండియా స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం








**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

నేటి బాలలే రేపటి దేశం భవిష్యత్తుకు పునాదులు అని ఖమ్మం మేయర్ నీరజ ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్ తదితరులు అన్నారు. ఖమ్మం నగరంలోని షైన్ ఇండియా స్కూల్ లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ, ప్రముఖ వైద్యులు డా.మేదరమెట్ల అనిల్ కుమార్, అతిథులుగా ఖమ్మం టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్ (ఆర్థోపెడిక్స్) ఎంఎస్, డాక్టర్ వేములపల్లి సింధు (డెర్మాటాలజీ) కార్యక్రమంలో పాల్గొన్న షైన్ ఇండియా స్కూల్ చైర్మన్ తాళ్లూరి సృజన్ కుమార్, సెక్రటరీ కరస్పాండెంట్ తాళ్లూరి ఉషారాణి, మరియు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

## సెయింట్ తెరెస్సాలో చిల్డ్రన్స్ డే అదుర్స్



**అయిండ్ల సంతోష్( కెరటం న్యూస్ ప్రతినిధి)**

బాలల దినోత్సవం ను పురస్కరించుకొని గురువారం సెయింట్ తెరెస్సా హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు ను చిన్నారులతో తో కేక్ కట్ చేపించటం జరిగింది. ఈ సంధర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ మన దేశానికి మొదటి ప్రధాని అని, ఆయనకు చిన్నపిల్లలు అంటే చాలా ఇష్టమని, మంచిగా చదువుకుని ఉన్నతస్థాయిలో ఉండాలని అన్నారు. చిన్నపిల్లలు నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పై దాడి హేయమైన చర్య

- **ఖమ్మం జిల్లా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన**




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**
వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,రెవెన్యూ అధికారులు, ఫోర్త్ క్లాస్, ఎన్జీఓ అధికారులపై దాడిచేయడం హేయమైన చర్యని టి జి ఓస్ జిల్లా అధ్యక్షులు కాస్తాల సత్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర టిజీఇ జేఏసీ పిలుపుమేరకు గురువారం ఖమ్మం ఐడీఓసి కార్యాలయం, జిల్లా కలెక్టరేట్ ఎదుట లంచ్ అవర్ లో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీ ధరించుకొని ధర్నా



నిర్వహించారు. కాస్తాలతో పాటు కళావతి బాయ్, మోదుడు వేలాద్రి, గుంటుపల్లి శ్రీనివాస్, జస్. ఎస్.జయపాల్, కొణిదెన శ్రీనివాస్, రాజశేఖర్ గౌడ్, డిఆర్డీఓ సన్యాసయ్య, జె ఏ సి నాయకులు యలమద్ది వెంకటేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరావు, పి సునీల్ రెడ్డి, మాట్లాడుతూ సమస్యను సామరస్యంగా మాట్లాడి పరిష్కారించుకోవాల్సింది పోయి, వికారాబాద్ జిల్లాలో ఫార్మ కంపెనీ కింద భూములు కోల్పోతున్న నిర్వాసితులు కలెక్టర్ ను సమస్యల పరిష్కారం కోసం మాట్లాడేందుకు పిలిచి, దాడి చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. ఈ దాడి వెనుక కుట్ర దాగి ఉందనే అనుమానం వ్యకం చేసారు. దానివేనుక ఎంతటి వారున్న క్షమించకుండా చట్ట బద్ధమైన చర్యలు తీసుకుని దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఐ డి ఓ సి లో పనిచేస్తున్న అన్ని శాఖల ఉద్యోగులు, సంఘాల నాయకులు ఉద్యోగులు కలిసి అనంతరం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సైదులు, వి. వెంకన్న, ఎస్. ప్రకాష్, టి. శ్రీకాంత్, రుక్మారావు, ఎం. వీరన్న, పి. రాధాకృష్ణ, అస్లాం, శంకర్, అంజమ్మ, వివిధ ప్రభుత్వ, రిటైర్డ్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు, శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# గొప్ప స్వాతంత్ర్య పోరాట యోధుడు నెహ్రూ

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**
బ్రిటిష్ కబంధ హస్తాల నుండి భారత దేశాన్ని రక్షిసించిన గొప్ప స్వాతంత్ర్య పోరాట యోధుడు నెహ్రూ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ కొనియాడారు. గురువారం జవహర్ లాల్ నెహ్రు జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిసిసి అధ్యక్షులు దుర్గా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ అధ్యక్షులు రాయల నాగేశ్వర్ రావుతో కలిసి నెహ్రూ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ....అలీనోద్యమానికి ఆద్యుడు.. సోషలిజా నికి జైకొట్టిన భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని అన్నారు . బ్రిటిష్ పాలనలో దోపిడీ కి గురైన దేశ ఆర్థిక వ్యవస్థను పంచవర్ష ప్రణాళికలు చేపట్టి ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఆయన పాటుపడ్డా రని అన్నారు. ఇక, నెహ్రుకి బాలల అంటే ఎంతో ఇష్టం. అందుకే ఆయన పుట్టిన రోజును బాలల



దినోత్సవంగా జరుపుకుంటామని గుర్తు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా నవంబరు 20న చిల్డ్రన్స్ డే జరిపితే.. అంతకు 6 రోజుల ముందే భారత్‌లో ఈ వేడుక వస్తుంది అని అన్నారు. ప్రతి ఒక్కరూ నెహ్రూ ఆకాంక్ష కు అనుగుణంగా, ఆయన స్ఫూర్తి తో ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా ఐఎన్ టీయూసీ, మహిళ, సేవాదళ్ అధ్యక్షులు, కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, కార్పొరేటర్ రాపర్తి శరత్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, షేక్ అబ్దుల్ రషీద్, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, కమతం రామక్రిష్ణ, నూకారపు వెంకటేశ్వరరావు, షేక్ అబ్బాస్ భేగ్, బాణాల లక్ష్మణ్, రజీ భాయ్,సంపటం నరసింహరావు, బెజ్జం గంగాధర్,బీరెడ్డి రమేష్,భూక్యా సురేష్, మహమూద్, పాషా, గౌస్ పాషా, ఫరీద్ ఖాద్రి, బడేమియా, సాయి కిరణ్, కందుల వెంకటనారాయణ, గోపీ నాయక్,దొడ్డ నగేష్, పర్వత శ్రీనివాస్,భవాని, కందుల శ్రీనివాస్, కొలిపొంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 71వ సహకార వారోత్సవాలను ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**
ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం నందు 71 వ అఖిల భారత సహకార వారోత్సవాలు, బ్యాంకు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం నందు కాకతీయ సహకార శిక్షణ కేంద్రం. వరంగల్ వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య, సహకార ధర్మాపీఠం భూమయ్య, జిల్లా కేంద్ర సహకార అధికారి గంగాధర్, బ్యాంకు సీఈఓ వసంతరావు, శ్రీనివాసరావు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శిగా భూక్య శ్రీనివాస్

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**



సిపిఐ ఎం 3 టౌన్ మండల కార్యదర్శిగా ప్రస్తుత సిట్టింగ్ కార్యదర్శి భూక్య శ్రీనివాస్ తిరిగి ఎన్నికయ్యారు గురువారం త్రీ టౌన్ ఏరియాలోని వర్తక సంఘ భవనంలో జరిగిన మహాసభలు భూక్య శ్రీనివాసన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ ప్రజా పోరాటాలకు సిపిఎం సిద్ధం అవుతుందని అన్నారు. గురువారం సిపిఎం ఖమ్మం 3 టౌన్ ఎనిమిదవ మహాసభ స్థానిక వర్తక సంఘం భవనంలో జరిగింది. మహాసభ కంటే ముందు మిర్చి మార్కెట్ నుండి బోస్ సెంటర్ మీదుగా వర్తకసంఘం భవనం వరకు ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి భారీ ప్రదర్శన జరిగింది. ప్రదర్శన అనంతరం వర్తన సంఘం భవనం ఎదురుగా పార్టీ జెండాను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ఆవిష్కరించారు. మహాసభకు అధ్యక్ష వర్గంగా వజేనేపల్లి శ్రీనివాసరావు, ఎర్ర గోపి, పత్తిపాక నాగ సులోచన, ఎల్లంపల్లి వెంకట్రావు వ్యవహరించారు. అనంతరం జరిగిన మహాసభలో ప్రారంభ ఉపన్యాసం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అంత ముందు ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకి సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు.

## రాఘవరావు తండ్రి మృతదేహానికి దయాకర్ రెడ్డి నివాళులు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఎ) రాఘవరావు తండ్రి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున మరణించారు. మృతి విషయం తెలుసుకున్న క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో కూసుమంచి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి తదితరులు ఉన్నారు.

# దుమ్ముగూడెం ప్రభుత్వ పాఠశాలలలో ఘనంగా చాచా నెహ్రూ జయంతి

- బాలల దినోత్సవ వేడుకలు
- విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 14:** భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ (చాచా నెహ్రూ) జయంతి, బాలలదినోత్సవ దుమ్ముగూడెం మండలంలోపలు ప్రభుత్వ పాఠశాలలలో గురువారం ఘనంగా జరుపుకున్నారు దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులే గురువుల వేషధారణలో జిల్లా విద్యాశాఖ అధికారిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వ్యాయామ ఉపాధ్యాయునిగా ఉపాధ్యాయులుగా మారి తరగతి గదులలో సబ్జెక్టులు వారిగా పాఠాలు బోధించారు, ఈ కార్యక్రమంలో పిల్లలు టీచర్లు గా నిర్వర్తించిన విధులు గురించి మాట్లాడుతూ మా గురువులు మాకోసం ఎంత శ్రమ పడుతున్నారో ఈ రోజు తెలిసింది, టీచర్ గా పాఠాలు బోధించడం చాలా



కష్టంతో ఓపికతో కూడుకున్న పని అని, ఇక మీదట మా టీచర్లతో క్రమశిక్షణతో ఉంటామని తెలుపుతూ ఉద్వేగానికి గురయ్యారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవి రామారావు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పూజారి, రమణమ్మ, కో ఆప్షన్ నంబర్ ఎస్.కె హుస్సేన్ అహ్మద్, గ్రామ పెద్దలు కొత్తురి, సీతారామారావు టీచర్లు కోటేశ్వరి, సరస్వతి, నర్మద, ప్రసన్న, రవి, రామకృష్ణ, మైకేల్, శ్రీను, సత్యం బాబు, రాజులు పాల్గొన్నారు.

**గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో...** మండల కేంద్రం లక్ష్మీనగరం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పండిట్ జవహర్ జవహర్లాల్ జయంతి వేడుకలు బాలల దినోత్సవాన్ని ఘనంగా ఉత్సవాహ పూరిత వాతావరణంలో జరుపుకున్నారు. ముందుగా చాచా నెహ్రూ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శకినం సావిత్రి ఉపాధ్యాయులు సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థినిలు ప్రత్యేక వేషధారణలో ఉపాధ్యాయులుగా తరగతి గదులలో పాఠ్యాంశాలను బోధించారు. పాఠశాలలు ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న అన్ని విభాగాలలో విద్యార్థులు బాధ్యతలు నిర్వహించారు. డ్రాయింగ్ ఉపాధ్యాయుని గా పాఠశాల విద్యార్థిని బ్లాక్ బోర్డ్‌పై వేసిన చిత్రం



అందర్నీ ఆకర్షింపజేసింది.

**నర్సాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో**

నరసాపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో



చాచా నెహ్రూ జయంతి బాలల దినోత్సవ వేడుకలు కోలాహాలంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారిన వేళ తరగతులలు నిజమైన ఉపాధ్యాయులను మరిపించే విధంగా పాఠాలను బోధించి ఔరా అనిపించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు బహుమతులు అందించిదవారిని అభినందించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం. వెంకట్రావు

- దళారీలకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్14:** దుమ్ముగూడెం గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకే ధాన్యాన్ని మోసపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొలుగోలు చేసేందుకు 30 వేల కోట్ల రూపాయ నిధులు మంజూరు చేసిందని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు నిర్వాహకులను ఆదేశించారు. సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ప్రకటించిందని, ఈ బోనస్ డబ్బులు ధాన్యం కేంద్రాల్లో అమ్మిన 10,15 రోజులలో జమ అవుతాయి అని తెలిపారు.ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి ఓపీఎంఎస్ చేసి రైతులకు సకాలంలోడబ్బులు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమలో తహసీల్దార్ అశోక్ కుమార్, సొసైటీ చేర్మన్ కిలిమి. ఎల్లారెడ్డి ,సొసైటీ కార్యదర్శి హిమబిందు,సొసైటీ డైరెక్టర్లు శ్రీనుబాబు, బొల్లి సూర్యచంద్రరావు, ఆకుల లక్మీపతిరావు కాలువ పూర్ణయ్య , భద్రమ్మ ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా. శ్రీనివాసరావు (అబ్బులు), నాయకులు, మట్టా. వెంకటేశ్వరరావు ( శివాజీ ) తెల్లం. హరికృష్ణ , దర్శి. సాంబశివరావు తోట. రమేష్, పిల్లక. వెంకటరెడ్డి , శ్రీధర్ ,చంటి, సమ్మయ్య, బాలాజీ, నరేంద్రలు పాల్గొన్నారు

# పోలీసులకు పట్టుబడిన మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యురాలు ఓయం నందే

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 14:** మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యురాలు వ్యోం నందేను దుమ్ముగూడెం పోలీసులు గురువారం సీతానగరం శివారులో పట్టుకున్నారు. మండలం పరిధి సీతానగరంలో గురువారం దుమ్ముగూడెం పోలీసులు, సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తూ ఉండగా తనిఖీల్లో నిశాధిత సిపిఐ మావోయిస్టు పార్టీ చత్తీస్గడ్ రాష్ట్రం ఫార్మేట్ ఏరియా కమిటీ అనుబంధంగా పనిచేస్తున్న క్రాంతికారి ఆదివాసి మహిళా సంఘానికి చెందిన అజ్ఞాత దళ సభ్యురాలిని అదుపులోకి తీసుకున్నారు అదుపులోకి తీసుకున్న.దళ సభ్యురాలి .ఓయం నందే అలియాస్ సమ్మక్క, కొత్తగూడ గ్రామం, బీజాపూర్ జిల్లా చత్తీస్గడ్ రాష్ట్రంగా పోలీసులు తెలిపారు. ఓయెమ్ నందే తన 16వ ఏట 1999 సంవత్సరంనుండి 2002 వరకు నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన బాసగూడ



ఏరియా బాలల సంఘంలో సభ్యురాలిగా పని చేసిందని, అనంతరం 2002వ సంవత్సరం నుండి 2018 వరకు చత్తీస్గడ్ రాష్ట్రం పామేడ్ ఏరియాలో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి అనుబంధంగా పని చేస్తున్న క్రాంతికారి ఆదివాసి మహిళా సంఘంలో ధళ సభ్యురాలుగా, 2018 నుండి నేటి వరకు ఏరియా కమిటీ సభ్యురాలుగా పనిచేస్తుందని, కేఏఎంఎస్‌లో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ అగ్ర నాయకుల ఆదేశాల ప్రకారం తన తోటి దళ సభ్యులతో పామేడు ఏరియాలోని ఆదివాసి గ్రామాల్లో సంచరిస్తూ సమావేశాలు నిర్వహిస్తూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కార్యక్రమాలను నిర్వహించడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మావోయిస్టు పార్టీతో కలిసి తిరుగుబాటు చేసే విధంగా అమాయక ఆదివాసి ప్రజలను ప్రేరేపించటం వంటి కార్యక్రమాలను చేపట్టిందని పోలీసులు వివరించారు. అరెస్ట్ అయిన ధర సభ్యురాలి నుండి మావోయిస్టు పార్టీకి చెందిన కరపత్రాలు, సాహిత్యం స్వాధీనం చేసుకొని, భారతీయ న్యాయ సంహిత, తెలంగాణ సెక్యూరిటీ యాక్ట్ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించినట్టు పోలీసులు పేర్కొన్నారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో దాని అనుబంధ సంస్థలు పనిచేస్తూ అమాయక ఆదివాసి ప్రజలను రెచ్చగొడుతూ వారి చేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ప్రేరేపించినా, ఆదివాసి ప్రాంత అభివృద్ధికి అడ్డుకున్నా, అట్టివారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని., అటువంటి వారి గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# దేశానికీ దిశా నిర్దేశం సేసిన మహనీయుడు జవహర్లాల్ నెహ్రూ

- భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 14:** నేటి బాలలే రేపటి పౌరులు అంటూ దేశానికి దిశానిర్దేశం చేస్తూ చాటిచెప్పిన మహనీయుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ అని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. చాచా నెహ్రూ జయంతి జయంతి సందర్భంగా దుమ్ముగూడెం లో నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రజల స్వేచ్ఛకోసం సర్వమూ త్యజించిన ఉద్యమధీరుడు-భారతదేశపు మొట్టమొదటి ప్రధాని-నవభారత నిర్మాత పండిట్ జవహర్'లాల్ నెహ్రు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దుమ్మగూడెం మండల తహసీల్దార్ అశోక్ కుమార్ఆర్ ఐ కల్లూరు వెంకటేశ్వర్లు సొసైటీ ఛైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి సొసైటీ కార్యదర్శి హిమబిందు సొసైటీ పాలకవర్గం,శ్రీనుబాబు, బొల్లి సూర్యచంద్రరావు లక్మిపతి,పూర్ణయ్య,భద్రమ్మ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు మట్టా శివాజీ, తెల్లం హరికృష్ణ సాంబశివరావు, తోట రమేష్ పిల్లక వెంకటరెడ్డి శ్రీధర్ చంటి సమ్మయ్య బాలాజీ నరేంద్ర, సొసైటీ సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు పండించిన అన్ని పంటలను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

- ప్రజాపంథా మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు సాయన్న డిమాండ్

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 14:** రైతులు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు రాయన్న ప్రభుత్వాన్ని గురువారం మండలం పెద్దార్లగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రం ఆ పార్టీ, అఖిల భారత రైతు సంఘం ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు అఖిల భారత రైతు సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షులు సున్నవే సున్నం వీరభద్రం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాయన్న మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వం కొనాల్సిన ధాన్యం పత్తి మార్కెట్ యాడ్లు సిసిఐలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు దళారులకు తక్కువ ధరలకే తమ





పంటలు అమ్ముకొని ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి మానుకొని వెంటనే కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని రైతులకు కావలసిన అన్ని గోని సంచులు ఇవ్వాలని కాటా అమాలి కూలి ఖర్చు ప్రభుత్వమే భరించాలి తేమ శాతంతో సంబంధం లేకుండా దేశరత్తుగా పంటలను కొనుగోలు చేయాలి ఎన్నికల్లో ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి రైతుల్ని మోసం చేసిన దళారీలపై చట్టపరమైన చర్య తీసుకోవాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామ చిట్టి వెంకటేశ్వర్లు ఎస్ శంకర్ భీమయ్య నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ దుమ్ముగూడెం తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 14:** వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ పై జరిగిన దాడిని కండిస్తూ దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది భోజన విరామ సమయములో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. దాడి చేసినవారు ఎంతటివారై నైనా కఠినంగా శిక్షించాలని నినదించారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కే.నరసింహారావు, గర్థవర్లు కల్లూరి. వెంకటేశ్వర రావు గజ్జల నరసింహారావు జూనియర్ అసిస్టెంట్ భారతి టైపిస్ట్ శ్రీనివాసరావు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.